నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# నిర్మల్

శనివారం 9 డిసెంబర్ 2023
SATURDAY, DECEMBER 9, 2023

NIRMAL

పేజీలు : 8
PAGES




## మంచుకురిసే వేళలో..

- మరో కశ్మీరంగా అడవుల జిల్లా
- ఎన్‌హెచ్-44పై వాహనదారుల ఇక్కట్లు

ఆదిలాబాద్-నాగ్‌పూర్ జాతీయ రహదారిపై లైట్లు వేసుకొని వెళ్తున్న వాహనదారులు

**మిజాంగ్ తుఫాన్ ప్రభావంతో** ఆదిలాబాద్ జిల్లాను పొగమంచు దుప్పటిలా కమ్మేసింది. పల్లెలే కాదు.. జిల్లా కేంద్రం కూడా మరో కశ్మీరాన్ని తలపించింది. శుక్రవారం ఉదయం 8 గంటలు దాటినా, దట్టంగా పొగమంచు కురుస్తుండడంతో రహదారిపై లైట్ల వెలుతురులో నెమ్మదిగా కదిలే పరిస్థితి నెలకొంది. జిల్లాకేంద్రంతోపాటు ఏజెన్సీ ప్రాంతాల్లో చలి తీవ్రత గణనీయంగా పెరిగింది. బయటకు రావాలంటేనే ప్రజానీకం వణికిపోతున్నది. ఎన్‌హెచ్ 44ను కూడా పొగమంచు కప్పేసింది.

- ఎదులాపురం/ఆదిలాబాద్ రూరల్, డిసెంబర్ 8

.. మధ్యపేజీలో




## మంత్రివర్గంలో
# చోటేది?

ఉమ్మడి జిల్లాకు రెండు మంత్రి పదవులని జోరుగా ప్రచారం

- ముగ్గురు సీనియర్ నేతల ఆశలు గల్లంతు
- ఢిల్లీకిపోయి పైరవీ చేసినా దక్కని ఫలితం
- రెండో దఫా మంత్రివర్గ విస్తరణ లేకపోతే పరిస్థితి ఏమిటన్న ఆందోళన
- కాంగ్రెస్ కేడర్‌లో అసహనం

.. మధ్యపేజీలో

**గురువారం రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం** కొలువుదీరగా, మంత్రి వర్గంలో ఉమ్మడి జిల్లాకు చోటివ్వకపోవడంపై కేడర్‌లో అసహనం వ్యక్తమవుతున్నది. ముగ్గురు సీనియర్ నేతలైన వినోద్, వివేక్, ప్రేమ్‌సాగర్‌రావులలో.. ఇద్దరికి కచ్చితంగా మంత్రి పదవులు ఇస్తారన్న చర్చ సాగగా, చివరికి హ్యాండివ్వడం హాట్ టాపిక్‌గా మారింది. గతంలో మినిస్టర్‌గా పనిచేసి పదేళ్ల తర్వాత ఎమ్మెల్యేగా గెలిచిన ఓ నేత ఏకంగా ఢిల్లీకి పోయి పైరవీ చేసినా పరిగణలోకి తీసుకోలేదన్న ప్రచారం జరుగుతున్నది. హేమాహేమీలుగా పేరొందిన వీరిని విస్మరించడం ఏమిటన్నది ఆయా వర్గాల్లో మిలియన్ డాలర్ ప్రశ్నగా మిగిలిపోయింది. పోనీ.. రెండో విడుత మంత్రివర్గ విస్తరణలోనైనా అవకాశమిస్తారనుకుంటే.. అది ఉంటుందో లేదోనని వారంతా మదనపడుతున్నట్లు తెలుస్తున్నది.

- మంచిర్యాల, డిసెంబర్ 8 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)



## యాసంగి
# సేద్యానికి రెడీ

- అత్యధికంగా లక్ష ఎకరాల్లో వరి పంట
- 85 వేల ఎకరాల్లో మక్క, 60 వేల ఎకరాల్లో శనగ
- 20-30వేల ఎకరాల్లో నువ్వు, సన్‌ఫ్లవర్, వేరుశనగ తదితర పంటలు
- ఎరువులు, విత్తనాలు సకాలంలో అందేలా అధికారుల ఏర్పాట్లు

**నిర్మల్ జిల్లాలో 2.70 లక్షల ఎకరాల్లో సాగుకు అవకాశం**

**నిర్మల్ జిల్లాలో** యాసంగి సీజన్ పంటల సాగుకు సంబంధించి అధికారులు ప్రణాళికను సిద్ధం చేశారు. ఏ గ్రామంలో ఏ పంట సాగు చేయనున్నారనేది నివేదిక తయారు చేశారు. జిల్లా వ్యాప్తంగా 2.70 లక్షల ఎకరాల్లో వివిధ పంటలు సాగు చేయనుండగా, అత్యధికంగా సుమారు లక్ష ఎకరాల్లో వరి వేయనున్నారు. ఇప్పటికే చాలా చోట్ల రైతులు వరినార్లు పోయగా, వేలాది ఎకరాల్లో ఇతర పంటలు సాగు చేస్తున్నారు. ఈ క్రమంలో ఆయా పంటలకు అవసరమైన విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు. - నిర్మల్, డిసెంబర్ 8 (నమస్తే తెలంగాణ)

.. మధ్యపేజీలో

## తెల్లబంగారానికి
# తెగులు

**వర్షాలతో దెబ్బ తింటున్న పత్తి**

- నల్లబడిపోతున్న ఆకులు, కాయలు
- దిగుబడిపై తీవ్ర ప్రభావం
- ఆందోళన చెందుతున్న రైతులు
- సస్య రక్షణ చర్యలు చేపట్టాలంటున్న అధికారులు



..మధ్యపేజీలో

**వర్షాల నేపథ్యంలో** తెల్లబంగారానికి తెగులు సోకుతున్నది. చెట్టుపైనున్న కాయలతో పాటు ఆకులకు నల్లమచ్చలు వచ్చి రాలిపోతుండగా, దిగుబడిపై తీవ్ర ప్రభావం పడే పరిస్థితి దాపురించింది. గతేడాది జిల్లాలో 3.55 లక్షల ఎకరాల్లో సాగు చేయగా, మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉండడంతో రైతాంగం ఈ యేడాది 5 వేల ఎకరాల్లో అదనంగా పత్తి వేసింది. పంట చేతికొస్తున్న వేళ... తుఫాను తమ ఆశలపై నీళ్లు చల్లిందని అన్నదాతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

- కుమ్రం భీం ఆసిఫాబాద్, డిసెంబర్ 8 (నమస్తే తెలంగాణ)